అక్షరకురాని చదువు

పిల్లవాడి ఒక జ్యోతిష్కుడు ఒక పోలీసు చరిత్ర అన్నా చదువు కొన్నావా?"

"లేదండీ"

"లేకపోతే నీ జీవితంలో సగం వృథా చేసుకొన్నావు నీకేమం లెక్కలన్నా నేర్చుకొన్నావా?"

"నేను లెక్కలు కూడా నేర్చుకోలేదు డీ"

"అయితే నీ జీవితం ముప్పాతిక వంతు వృథా"

ఇంతలోకి పడవ నడిపవధ్య భాగానికి వచ్చింది పెద్దపెట్టున గాలీచింది కెరటాలకు బోటు తల్లక్రిందులయింది

"ఇన్ని నేర్చుకొని ఇంతకూ మీకు ఈత వచ్చునా వండితులు గారూ!" అంటూ అరిచాడు బోటు వాడు

"లేదు" అంటూ బుటకలు వేస్తూ, నీళ్లు మింగుతూ, కళ్ళు తేలవేస్తున్నాడు పండితుడు

"అయితే నీవు కొంత నీ జీవితాన్నే వృథాచేస్తున్నావు"

"నా ఖాబు రక్షించు"

"అయితే నా భుజం పట్టుకో ఒడ్డున పడేస్తాను" అంటూ అతన్ని భుజానవేసుకొని ఒడ్డుకు ఈదుకు వెళ్లాడు పడవవాడు

పోరు నష్టము-పొందు లాభము

—శ్రీ అప్పా విజయభాస్కర్

క్రాకులు రెండోశ రోజునను
కలిసి డ్రాంగెలె నాశరొట్టె
తినుటకు తోటకు పోయినవి,
పంచగ చూచినవా రొట్టె
పంతులు సమముగ లేవనుచు
వాదులాడ జొచ్చినవి
పొంకియున్న కుక్క యొకటి
పట్టిపారె రొట్టెను,
కాదులంత కలహముధి
కంటనీరు పెట్టినవి
తమలో తమకు యుద్ధము
పై వాకి వచ్చునని
తిరిగి రొట్టె పొందుటకై
తలచిన వుపాయ మొండు
ఒక్క కావురందు రొట్టె
కుక్క తినుచుండగని
ఒక్క కాకి వెనుకకు వెళ్ళి
తోకపైన పొడిచెను
వెంటనె కుక్క భ్రామించు
వెనుకవైపుకు తిరిగెను
ముందువైపునున్న కాకి
రొట్టెనట్టి పారెను
యుక్తి ఫలియించె, వాటి
భక్తి చేకూరెను
సంతరమున రొట్టెనని,
సమముగ భుజియించెను
కాన బాటలు మనము
కలహాలు లాడరాదు
పొరపాటున నేడో
పోరు మనము తెచ్చుకొని
స్టేటు పాలైనచో
కడచునుపాయం బరసి
కాంచగవలె సుఖములు

కోతి చేసిన గొప్ప న్యాయం

శ్రీ యలమంచిలి శోభేశ్వరరావు

పాలపల్లి గ్రామమందు
పాలవాడు కలడు ఒకడు
ప్రక్కనున్న పల్లెలోన
పాలలోన నీళ్లు గలిపి
అమ్మినాడు చాల చాల
సొమ్ము చేయగలిగినాడు

ఇది చాలక పేరాసతో
గుంటనున్న ధనమునంత
మూటగట్టి పట్నానికి
మోసుకొనుచు పోవుచుండ

దారిలోన ఎండచేత
కాను ఒక్క చెట్టుక్రింద
కూరుచుండ నిద్రవచ్చె
కోతి చెట్టుపైన నుండి
చెంగున కాడుమీద మూట
దొంగిలించుకొనిపోయెను
బాటముగా కొమ్మపైన
మూటనిప్పి కోతి బాన

రూకలన్ని ఒక్కటొకటి
ఆకరాయి తనముగాను
చెట్టుక్రింద చెప్పులోన
చెట్టుక్రింద నేలమీద

విసరుచు డ పాలవాడు
వేగముగా లేచి చూచి
నేలబడిన రూపాయల
నేరుకొనెను గొల్లుమనుచు

నీటబడిన డబ్బుపోగ
నేల దొరికినట్టి డబ్బు
సరిగ సగము మాత్రముంట
చాల సంతసి చెనతడు

నీళ్ళపాల డబ్బు అంత
నీళ్ళపాలు కాగ తుదకు
గట్టిపాల డబ్బు తనకు
గట్టిమీద దొరికినదని

కోతి తనకు చేసినట్టి
గొప్ప న్యాయమున కతండు
సంతసించి ఇంటి ముఖము
చవ్వన కాంబట్టినాడు

సోది

—డి వి ప్రసాద్

రష్యన్ పత్రికలో ఆంధ్ర చిత్రకారుని చిత్రాలు

ఆంధ్ర చిత్రకారుడైన గిడుతూరి సూర్యం కళాచిత్రాలనూ, స్వీయచరిత్రనూ ప్రఖ్యాత రష్యన్ మాసపత్రిక "ఇవస్త్రాన్నియ చిత్రిరతూర" అంటే చిత్రకళా సారస్వత అనే మాసపత్రిక జూలై 1959 సంచికలో ప్రచురించి, గిడుతూరిని లక్షలాది సోవియట్ పాఠకులకు పరిచయంచేశారు ఇటీవలనే గిడుతూరి బ్రాసిన గేయం "యంగపుష్కిన్ లెనిన్"ను ప్రముఖ రష్యన్ మాసపత్రిక "సవ్రెమేన్ని కత్రోక్" (అంటే మోడర్న్ ఓరియంట్) లెనిన్ ప్రత్యేక సంచికలో ప్రచురించారు అదే పత్రికలో "శాస్త్రజ్ఞా" అనే శాంతి సంబంధించిన గేయాన్ని, "శాంతి" అనే వర్ణచిత్రాన్ని ప్రచురించనున్నారు

మాస్కో పట్టిపుల్ ఫిల్మ్ స్టూడియోవారు నిర్మిస్తున్న "పాల్గొనబోవు ఓబ్లకే' ప్రఖ్యాత కవి (హిస్టరీ ఆఫ్ ది కాస్యం చిత్రీకరణ) అనే కార్టూన్ చిత్రానికి శ్రీ గిడుతూరి వృత్తిదర్శకునిగా పనిచేశారు

ప్రస్తుతం ఓరియంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌వారి కోరికపై "వేమనపద్యాలు"ను రష్యన్‌లోకి అనువదించే విషయంలో సహాయం చేస్తున్నారు

మీ పుస్తకాలు

ఎవరు మ్యావ్" అన్నారు?

నిద్రపోతోంది కుక్కపిల్ల
ఎవరో మ్యావ్ అన్నట్లు విన పడింది

ఎవరలా అన్నారా అని కుక్కపిల్ల పెదుక్కుంటూ పోయింది

కోడిపుంజు నడిగితే "కొక్కొరొకో" అంటూ నడిచింది

చిట్టెలుకనడిగితే "కిచకిచ" లాడింది

బొచ్చుకుక్క నడిగితే 'భౌ భౌ" మని అరుచి మాలలొట్టింది

కోనటీక కోలికిపోతే 'జుంజుం" అంటూ రాగంతీయడమేగాక కుర్రపిల్ల ముక్కుమీద కట్టింది

పోనడిగింది నిరక్ష్యంగా జవాబు చెప్పకుండా వెళ్లిపోయింది

కప్ప 'బెబెకు" లాడుతూ హేళన చేసింది

తడిసిన ఒళ్ళుతో, కాచిన కుక్కతో ఇటికెళ్లి తీరాచూస్తే కిటికీలో "మ్యావ్" అంటోంది ఎల్లి దాన్ని తరిమి హాయిగా నిద్రపోయింది

ఈ చిన్ని కథను మంచిరుంతి బొమ్మలతో మాస్కోలోని పరదేశ భాషా వాఙ్మయ ప్రచురణాలయంవారు తెలుగులో ప్రచురించారు రచయిత వ్లాడిమిర్ సుతేయెవ్ మీవద్ద ఇదివరకు లేకపోతే ఇప్పుడైనా కొనవలసిన పుస్తకం

వెల 81 పైసె

* * *

ఇలా టిడే మరో రంగు రంగుల బొమ్మల పుస్తకం "మేక, మూడు మేక పిల్లలు" కథ చెప్పింది ఇదాన్ క్రింగా బొమ్మలు గీసింది డెమ్ దీన్ని బుఖారెస్ట్ (రుమేనియా)లోని పరదేశ భాషా ప్రచురణాలయం వారు ప్రకటించారు వెల 81 పయా పైసలు

ఒక మేకకు మూడు మేక పిల్లలున్నాయి తల్లి మేక అడవికి వెళుతూ ఒక గుర్తు చెప్పి అలా అంటేనే తలుపు తీయమని పిల్లలకి చెప్పి వెళ్లింది తోడేలు, తల్లి మేకలా అరచి తలుపు తీయమంది చిన్నది తడ్డన్నా తినక తలుపు తీసింది పెద్దపిల్ల దాన్ని గుటుక్కున మింగింది తోడేలు రెండోపిల్ల తొట్టిలోంద దాక్కుంది కాని పట్టి తెలివితక్కువది తోడేలు తుమ్మితే "మా రేష్మ బతుకు పెద్దయ్యా" అని అరచి అయుటపడింది కాన్నా మూడా గుటుకాయ స్వాహాచేసి వెళ్లింది తోడేలు తల్లి రాగానే మూడో పిల్ల జరిగినదంతా చెప్పింది తల్లి మేక తల్లడిల్లన్ని తోడేలు పిందుకు పిలుచింది కిటకిటలాడే బొగ్గుగొయ్యి మీదకొట్టుకు, కెమ్మలు వేసి దాన్ని దానిపైన లక్కపీట వేసి ది ఆ పీట మీద పిందారగిస్తున్న తోడేలు, లక్కపీట కరిగి, నిప్పుగొయ్యిలో పడింది తల్లిమేక తోడేలుకు తగినబుద్ధి చెప్పింది మరి నీకు సొంత లైబ్రరీ వుందా? వుంటే దానిలో దీన్ని చదువు లేకపోతే దీనితో ప్రారంభించు

ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం,
విజయవాడ - 2

"లూనిక్" - మానవ పురోగమనం

తొలి మానవుడు ప్రకృతిని చూసి భయపడ్డాడు, దానికి దణ్ణాలు పెట్టుకున్నాడు- కాని అదేదశలో ఉండిపోలేదు తనచుట్టూ ఉన్న ప్రకృతి ప్రదర్శించే దృశ్యవిషయాలను చూసి భయపడినవాడు క్రమంగా ఆశ్చర్యపడడం నేర్చుకున్నాడు ఆశ్చర్యంలోనుంచి జిజ్ఞాసా, జిజ్ఞాసనుంచి విజ్ఞానమూ వెలువడ్డాయి

విజ్ఞానం క్రమంగా మానవుడికి ప్రకృతి నుంచి స్వేచ్ఛ ఇచ్చింది తల్లిబిడిలో ఒకప్పుడు అరుపోయస్థితిలో ఉండి, తల్లి చేస్తేతప్ప తనకుతాను ఏమీ చేసుకోలేని పిల్లవాడు క్రమంగా పెరిగి పెద్దవాడై వ్యక్తిత్వం సంపాదించినట్టుగా మానవుడు తన వైజ్ఞానిక కృషిద్వారా ప్రకృతి గీసిన గిరులు ఒక్కొక్కటేదాటి ప్రకృతినే తన ఇష్టానుసారం వినియోగించుకుంటూ పురోభివృద్ధి సాధిస్తున్నాడు

ఈ పురోగమనంలో సరిగా నూత్న మైలురాళ్ళు పరమాణు శక్తిపై మానవుడు సాధిస్తున్న విజయమూ ఆకాశపథంలోకి మానవుడు నిర్మించే మార్గాలూనూ

1957 దాకా భూమిపైనివసించిన ప్రాణులన్నీ భూమ్యాకర్షణశక్తి అనే శృంఖలానికి కట్టుపడి భూమినే అంటిపెట్టుకొని జీవించాయి - మట్టిలో పుట్టి మట్టిలో కలిశాయి

రెండేళ్ళక్రితం సోవియట్ శాస్త్రవేత్తలు ఈ దాటరాని నియమానికి ఒక సవరణ పెట్టారు వారు భూమిచుట్టూ కృత్రిమ ఉపగ్రహాలనుఏర్పాటు చేశారు కృత్రిమ ఉపగ్రహాలు నియమించటంలో కొత్త నియమం ఏమీ లేదు ఏ నియమంప్రకారం గ్రహాలన్నీ సూర్యునిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాయో, చంద్రుడు భూమిచుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాడో అదే నియమం ప్రకారం ఉపగ్రహాలు భూమి చుట్టూ శాశ్వతంగా తిరగ గలవు

కాని ఈ నియమం అమలు జరగాలంటే భూమి నుంచి ఏ వస్తువుగాని సెకండుకు సుమారు 800 మీటర్ల వేగంతో కదలాలి అంటే ఇది గంటకు 17 లేక 18 వేల మైళ్ళ వేగం శబ్దవేగం గంటకు 720 మైళ్ళు మాత్రమే శబ్దం కన్నా వేగంగా పరిగెత్తే విమానాలు ఇప్పుడిప్పుడే మనం చూస్తున్నాం దీన్నిబట్టి ఉపగ్రహాలు కృత్రిమంగా ఏర్పాటు చెయ్యటానికి పెద్ద ప్రతిబంధకం వేగం

అయితే రాకెట్ శాస్త్రం ఈ ప్రతిబంధకాన్ని ఎదుర్కొన్నది ఈ శాస్త్రాన్ని ఎంతో ముందుకు తీసుకుపోయిన సోవియట్ శాస్త్రవేత్తలు-రాకెట్ నిపుణులూ, రసాయనవేత్తలూ, ఇంజనీర్లూ మొదలైనవారు - కృత్రిమ ఉపగ్రహాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన వేగాన్ని సాధించారు

ఇది ఆకాశంపైన మానవుడు సాధించిన మొదటి విజయం

దీని వెనకటితే రెండవ విజయం ఈ యేడు ఆరంభంలో సోవియట్ శాస్త్రవేత్తలే సాధించారు వారు సూర్యుడి చుట్టూ ఒక కృత్రిమ గ్రహాన్ని ఏర్పాటు చేశారు ఆ కృత్రిమ గ్రహం భూమి నుంచి శాశ్వతంగా దూరం వెళ్ళిపోవటమే గాక భూమి యొక్క ఆకర్షణనుంచి పూర్తిగా తప్పించుకు వెళ్ళిపోయింది

భూమి చుట్టూ ఉపగ్రహాలను ఏర్పరచటం అనేది ఆకాశయానాలకు మొదటి మెట్టు వీటివల్ల రెండు ప్రయోజనాలు (1) భూమి చుట్టూ ఉండే వాతావరణం గురించీ, దానికి వెలువల ఉండే ప్రసారాలను గురించీ స్పష్టమైన శాస్త్రజ్ఞానం సంపాదించవచ్చు, (2) చంద్రుడికేసీ, శుక్ర, అంగారకాది గ్రహాలకేసీ ప్రయాణాలు చేసేటప్పుడు భూమికి సమీపంలో మజిలీ స్థావరాలుగా పెద్ద పెద్ద ఉపగ్రహాలను కూర్చవచ్చు

నిజమైన ఆకాశయానాలకు అవకాశం ఉందని మొదటగా రష్యన్ శాస్త్రవేత్తలు రుజువు చేసినది కృత్రిమ గ్రహం మొదటి "లూనిక్"తో అది భూమియొక్క ఆకర్షణనూ, చంద్రుడి ఆకర్షణనూ దాటి అంతర్గ్రహాకాశంలోకి వెళ్ళిపోయింది

ఇటువంటి పరిస్థితిలో సెప్టెంబరు 12 న సోవియట్ శాస్త్రవేత్తలు రెండవ లూనిక్‌ను చంద్రుడికి గురిచేసి ప్రయోగించారు అది నడిపేవాడు లేని వాహనమే అయినప్పటికీ ప్రయోక్తలు నియమించిన దారినే నడిచి, వారు అంచనా వేసిన సమయానికి 33 సెకండ్లు ఆలస్యంగా, చంద్రుడిలో వారు నిర్దేశించిన ప్రాంతాన్నే చేరుకున్నది

ఇది రాకెట్ ప్రయోగాలలో ఎంత మహత్తర విజయమో శాస్త్రవేత్తలకు మరింత బాగా తెలుస్తుంది అన్నదేశాలలో గల ప్రముఖ శాస్త్రజ్ఞులూ కూడా రెండవ లూనిక్ ప్రయోగంలో గల లక్ష్యశుద్ధిని గొప్పగా ప్రశంసించారు

భూమిపైన గల మానవులు చంద్రుడిపైకి వెళ్ళవచ్చు నన్న విషయం స్పుట్నిక్‌లు గాని, మొదటి లూనిక్ గాని రుజువు చెయ్యలేదు, ఆ పని రెండవ లూనిక్ చేసింది, ఎందుచేత నంటే సూర్యకుటుంబంలో ఒక గ్రహంనుంచి మరొక గ్రహానికి ప్రయోగం చేయదలచినప్పుడు అత్యంత ప్రాధాన్యం లక్ష్యశుద్ధికే ఉంటుంది

మాటవరసకు ఒక "ఆకాశనౌక"లో కొందరు ప్రయాణీకులు బయలుదేరారనుకుందాం ఆ ఆకాశనౌక అనుకున్న సమయానికి చంద్రుణ్ణి చేరక దాన్ని దాటివెళ్ళిపోయి ఏ సూర్యుడిలో ఉపగ్రహంగా తయారైతే ప్రయాణీకులకు ఎంత ప్రమాదం!

నౌకయొక్క వేగంప్రధానం కాదనికాదు లక్ష్యశుద్ధిఅన్నది చాలాభాగం వేగం పైననే ఆధారపడిఉన్నది 34 గంటల పాటు ప్రయాణం చేసిన లూనిక్ ఫలాని సమయానికి చంద్రుణ్ణి చేరుతుందని ప్రయోక్తలు ముందుగా చెప్పారంటే దాని వేగాన్ని త్రాసులతూచి గట్టు లెక్క కట్టారన్నమాట (దారి పొడుగూతా లూనిక్ ఒకే వేగంతో కదలదనేది మనం గుర్తుంచుకోవాలి అది భూమి విడిచిపెట్టినప్పుడు దాని వేగం గంటకు 25 200 మైళ్ళు, చంద్రుడిపైన అది పడేటప్పుడు దాని వేగం 8 వేల మైళ్లకు లోపు మధ్యదారిలో దాని వేగం యింకా తక్కువ!)

రెండవ లూనిక్ యొక్క వేగంపైన సోవియట్ శాస్త్రవేత్తలు సాధించిన విజయమే ఆకాశ ప్రయాణాలు సాధ్యమని రుజువుచేస్తున్నది చంద్రుడికి ప్రయాణం చెయ్యాలంటే ఆ వేగమే ఉండాలి అంత కంటె తక్కువవేగంతో ఆకాశనౌక వదిలితే అది భూమికి ఉపగ్రహంగా తిరుగుతూ ఉంటుంది ఎక్కువ వేగమైతే చంద్రుడిచుట్టూ ఉపగ్రహంగా తిరగవచ్చు లేదా చంద్రుణ్ణి దాటివెళ్ళి సూర్యుడికి ఉపగ్రహం కావచ్చు

నిజమే, "లూనిక్ 2" చంద్రుడిపై పడింది కాని దిగలేదు అయితే అందులో నడిపే మనిషి లేడు. అందులోనే మనిషి ఉండి "ఎదురు రాకెట్"ను సరిఅయిన సమయంలో ప్రయోగించినట్లయితే 9 వేల మైళ్ళ వేగాన్ని ఉపసంహరించి ఆకాశనౌక చంద్రుడి మీద చల్లగావాలే అవకాశం ఉంది

"లూనిక్ 2" ప్రయోగం వల్ల మనుషులు చంద్రుడి మీదికి ప్రయాణం చెయ్యటానికి రహదారి ఏర్పడిందనే కాదు ఇంకా సేకరించవలసిన శాస్త్ర విషయాలు చాలా ఉన్నాయి.

"లూనిక్ 2" అనేక శాస్త్ర విషయాలను సేకరించింది కూడా ఉదాహరణకు, భూమికి ఉన్నట్టుగా చంద్రుడికి అయస్కాంత క్షేత్రంలేదు చంద్రుడికి 10 వేల కిలోమీటర్ల (6 వేల చిల్లర మైళ్ళు) దూరంలో విద్యుత్పేరిత కణాల మండలం ఉన్నట్టు

"లూనిక్ 2' సేకరించిన శాస్త్ర విషయాలన్నీ ఇంకా బహిర్గతం కాలేదు వాటి ప్రాధాన్యం మనకు అర్థంకాకపోయినా ఆకాశయానాలకోసం కృషి చేసే శాస్త్రవేత్తలకు అర్థమవుతుంది

త్వరలోనే శాస్త్రవేత్తలు చంద్రయానాలు సాగించటానికి అవసరమైన శాస్త్ర విషయాలన్నీ సేకరించి, మానవ క్షేమానికి తగిన జాగ్రత్తలన్నీ తీసుకొని మానవ పురోగమనంలో మరొక అద్భుత శకం ఆరంభమవుతుంది

మహిళా మహోదయం

"నన్నే నీళ్ళు పోసుకోనీ!"

జీవితానుభవంనుండి తల్లులకొక పాఠం

యువరాజు రెండున్నర సంవత్సరాలు నిండాయి అయినా వాడు యింకా స్నానం చెయ్యడం నేర్చుకోలేదు నీళ్ళు ధారగా వస్తున్న కుంపు క్రింద చేతులు పైకెత్తి నిల్చొని, ఆ ధారవంక కళ్ళార్పకుండాచూస్తుండడం వాడికొక సరదా అయిపోయింది కానీపు అట్లాగుండి చిరకకు స్నానం చెయ్యి మెండలు పెడతాడు ఒక బుగ్గ రుద్దుకొని ఇంకొక బుగ్గ రుద్దుకొనడం మరచిపోతాడు కళ్ళకన్నులను సాధారణంగారుద్దుకోవడంలోనే ఇంకా చెవుల క్కర్రకొచ్చేటప్పటికి తన క్రీళ్ళమీద నుండి జలజల జారుతొన్న నీళ్లనిమత్తం అలా చిత్తూ, స్నానం చేసే టప్పుడు చెవులు రుద్దుకోవాలన్న సంగతే మరచిపోతాడు

వాడ తలకాడు ఒళ్ళు రుద్దుకొని స్నానం చేస్తాడేమోనని ఎదురుచూచి ఎదురుచూచి, తల్లికి విసుగెత్తిపోతుంది చూస్తూ నిల్చొని, వాడికి ఎట్లా స్నానం చేయ్యాలో బోధచెయ్యడమే ఆమెకు ఒకపెద్ద సమస్య అవుతుంది ఇదొక్కటేకాదు ఆమె చక్కదిద్దుకోవలసిన పనులు అనేకం వున్నాయి ఎట్లా స్నానం చెయ్యాలో వాడికి నేరపడంకంటే, తనంతటతాను వాడికి నీళ్లు పొయ్యడమే తేలికనిపిస్తుంది ఆ తల్లికి ఆమె బాగా నీళ్ళు పొయ్యగలదుకూడా అందుచేత ఆమె వాడిని బలవంతంగా తన చేతుల్లోకి లాక్కొని, వాడు "నాయంతట నేను నీళ్ళు పోసుకుంటాను అని ఉగ్గిపెట్టి ఏడుస్తున్నా, నీళ్లుపోసి వాణ్ణి ఆ తరవాత Xకిలోకి లాక్కుపోతుంది

ఎందుకు అలా చేయకూడదు?

రష్యన్ శాస్త్రజ్ఞుడు ఐ పి పావ్‌లోవ్, ఆయన సహచరులూ చేసిన పరిశోధనలను బట్టి, బాల్యపు తొలి రోజులలోనే, లేక శిశువులలోనే బిడ్డకు పరిస్థితులకు ప్రతిస్పందించే ఒక స్వభావమైన లక్షణం ఏర్పడుతుందని, అప్పుడే కొన్ని అలవాట్లు కూడా అవుతుంటాయని స్పష్టపడుతున్నది లేత ప్రాయంలో బిడ్డకు శిక్షణ యివ్వడంలో ఏవైనా లోపాలు జరిగినట్లయితే, ఆ తరవాత ఆ లోపాలను సరిదిద్దాలంటే సాధ్యపడదు కూడా బిడ్డకు క్రమక్రమంగా కొన్ని మంచి అలవాట్లను చేసినట్లయితే ఆ అలవాట్లు అతికినట్టు తీరాంతం ఉండిపోతాయి పైగా బలవంతంచేసి బిడ్డ చేత ఏదని చేయించడమైనా సంచిరికాదు ఒత్తిడి పెట్టడంచేత బిడ్డ తర్వతకూడా కొంతకాలకు చెడిపోతుంది బిడ్డ మొండికెత్తవచ్చుకూడా

క్రతిసీ పెద్దబాళ్లీ చేసి పెడుతున్నట్టయితే బిడ్డ పెరిగి పెద్ద అయ్యే అవ్వడికి, తన పనులు తాను పరిశుభ్రంగా నెరవేర్చుకోవలసిన దుస్థితికి గురికాకతప్పదు బిగ ఏదని ఎంత నిదానంగా చేస్తున్నప్పటికీ, ఒపికతో కనిపెట్టుకుండడం మంచిది కొత్త విషయాలు బిడ్డ తిన్నగా నేర్చుకొంటున్నప్పుడు ఏ మాత్రం తొందర పెట్టకూడదు వినుకు పడడం భావ్యం కాదు ఇంత మాత్రంలో బిడ్డను యథేచ్ఛగా, విచ్చల విడిగా వదిలిపెట్టకూడదు బిడ్డకు సరియైన మార్గం మేమిటో చూపిస్తూ ఆ దారిన బిడ్డ నడిచేటట్టు చెయ్యాలి బిడ్డలోని స్వేచ్ఛా ప్రవృత్తిని కొనసాగించాలి గానీ, దానిని త్రుంచి వెయ్యకూడదు స్వతంత్రంగా తన పనులు తాను నెరవేర్చుకోగలట్టు బిడ్డను ప్రోత్సహిస్తుంచాలి (సోవియట్ భూమినుంచి)

తృతీయ ప్రణాళిక

(శివ శేష తరకాయి)

విమర్శలపేనే బోనుపేర్లు పంచే డివిడెండ్లపై పరిమితులు విధించటానికి కూడా ప్రభుత్వం సమకూర్చగాలేదు బ్యాంకుల మొత్తం ధనములో కాటా నాలకు పెట్టుబడి, డిబెంచర్లు ధనం కంటే తక్కువ డివిడెండ్లు పొందే కాటా దార్లకు మాత్రమే! ఆడివిడెండ్ల సంపదనుపై పరిమితులు ఎందుకు విధించకూడదో ప్రభుత్వం కారణాలు చెప్పలేకపోతోంది

దేశ వ్యాపారం

విదేశ వ్యాపారములో ఎక్కువ భాగము ప్రభుత్వమే నిర్వహించాలి ఎగుమతి దుంకాలు తగ్గిస్తున్నా ఎగుమతులు పెరగటం లేదు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్గించాలని ఎగుమతి వ్యాపారములు కోరుతున్నారు సోమలిస్టు దేశాలతో జరిగే వ్యాపారాభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తున్నారు పాశ్చాత్య దేశాలనుంచి దిగుమతులు పెరుగుతున్నాయి మన ఎగుమతులు పెరగకుండా చూస్తున్నాయి ఎగుమతులు - దిగుమతుల అంతరము పెరుగుతుంటే విదేశ మారకపు ద్రవ్యం కొరత తీరే దెట్లు? తృతీయ ప్రణాళికా కాలంలో ఇదివరకు తీసికొన్న బుణాలు చెల్లించటం ప్రారంభించాలి దీర్ఘకాలిక బుణాలు సంపాదించటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించేట్లు కన్పించటంలేదు సోమలిస్టు దేశాలు మంజూరుచేసిన బుణాలు రూపాయల్లోనే చెల్లించవచ్చని, మనదేశము నుంచి అధికముగా దిగుమతి చేసుకోటానికి సిద్ధంగావున్నామని తెలియజేస్తున్నాయి రష్యా తృతీయ ప్రణాళికా కాలములో భారతదేశానికి ఇస్తానని చెప్పిన 180 కోట్లు, అంతకుమునుపు ఇచ్చిన బుణములు, మరకుల రూపములో ప్రముఖముగా చెల్లించవచ్చునని మంత్రి సూచించింది కేవలము యంత్రసరంజామే కాకుండా ప్రస్తుతము కల్పిత యూరాపుతుంది దిగుమతి చేసికొంటున్న కాగితము, రసాయనిక ఎరువులు సోమలిస్టుదేశాల నుండి దిగుమతి చేసికొంటే విదేశ మారక ద్రవ్యపు సమస్యకొంతవరకైనా తీరుతుంది

ఆహారధాన్యాల వ్యాపారంగాని, ఇతర సరకుల వ్యాపారముగాని, కొంతకాలమున్న సరకులకే పరిమితము చేయకూడదు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచటానికి వ్యాపారాన్ని ఉపయోగించటం ఆక్షేపణీయమేగాదు దాని వలన నష్టపడేది వ్యాపారస్తులు మాత్రమే! ఈ విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉపసంఘం అభిప్రాయంతో పాటిక్‌గారు ఏకీభవించినట్లు కల్పించటంలేదు ఆహార ధాన్యాల టోకువ్యాపారాన్ని ఒక లక్ష్యానికి సాధనముగా మాత్రమే ఉపయోగిస్తారట! వీలైనంతవరకు దాని అవసరంలేకుండాచేసి పనిగడుపుకుంటారట మరీ అవసరమనిపిస్తే శాశ్వతికంగా ఉపయోగించుకుంటారు

గ్రామీణ భూస్వామ్య, ధనిక వర్గాలకు నష్టములాని విధముగా, అర్థిక అసమానత్వమును తగ్గించాలనే ఆదర్శము తలలోదగాలిచ్చి, ప్రభుత్వరంగ విస్తరణకు ఉపయోగించాల్సిన పెట్టుబడులను వ్యవసాయ రంగములోకి మరలించాలనే ప్రముఖ కర్ధారణని కాంగ్రెసు ఉపసంఘం నిశిత వ్యక్తంజేస్తోంది అర్థికాభివృద్ధి పేరిట సోమలిస్టు లక్ష్యాలను ప్రక్కకు పెట్టాలనే అభివృద్ధి నిరోధక వర్గాల ప్రయత్నాలను నమ్ముజేసి, సాంఘిక, అర్థిక వ్యత్యాసాలలో పెరైన మార్పులు తీసికొనివస్తే తృతీయ ప్రణాళికను జయప్రదముగా అమలుజరుపుకోవచ్చు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు